గురువారం
2 ఏప్రిల్ 2026
సంపుటి: 03 సంచిక:4
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal


## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

మార్చిలో తొలిసారి రూ. 2 లక్షల కోట్లు దాటిన ఆదాయం

ఇది గతేడాదిలోని రూ.1,83,845 కోట్లతో పోలిస్తే

గణనీయమైన పెరుగుదల




4 లో



# ధరలు పెంచబోం

### పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సరఫరాను పెంచాలి

**వివిధ దేశాలతో కొనుగోలుపై దృష్టిసారించాలివేసవిలో విద్యుత్ కొరత రావొద్దు**

**పశ్చిమాసియా పరిస్థితులపై ప్రధాని మోదీ సమీక్ష**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగినా, దాని ప్రభావం దేశం మీద పడుతున్నా, భారత్‌లో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎల్ఎన్జీ గ్యాస్ ధరలను పెంచబోమని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలో భద్రతా వ్యవహారాల కేబినెట్ (సీసీఎస్) సమావేశం జరిగింది. ఈ భేటీలో ప్రధాని మోదీతో పాటు రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొన్నారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ఇంధన సరఫరాలు, ఎరువుల లభ్యత, భారతీయుల భద్రత, విద్యుత్

వివరాలు2లో..

## రష్యాలో కూలిన సైనిక విమానం

**29 మంది మృతి-సాంకేతిక లోపమా దాడి?**

**దర్యాప్తు చేస్తున్న రక్షణ శాఖ**



మాస్కో ఏప్రిల్1: రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకొని 29 మంది మృతిచెందారు. సైనిక విమానం ఏఎన్ క్రిమియా మీదుగా వెళుతుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విమానానికి గ్రౌండ్ కంట్రోల్‌తో సంబంధాలు తెగిపోయాయి. విమానంలో 23 మంది ప్రయాణికులు సహా ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. సాంకేతిక సమస్య వల్లే ఈ ప్రమాదం


వివరాలు2లో..

## తొలివిడత జనగణన మొదలు

**డిజిటల్ విధానంలో లెక్కింపు**

**మొదటి దశలో ఇళ్లను, రెండో దశలో జనాభాను లెక్కింపు**

**రాష్ట్రంలో మే11 నుంచి షురూ**



న్యూఢిల్లీ, ఏప్రిల్1: దేశంలో జనాభా లెక్కల కోసం కేంద్రం చేపట్టిన జనగణన తొలివిడత కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభమైంది. ఇది దేశవ్యాప్తంగా జరిగే 16వ జనగణన కాగా, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది 8వది. తెలంగాణ రాష్ట్రంలో తొలివిడత జనగణన మే 11 నుంచి ప్రారంభమై జూన్ 9 వరకు కొనసాగు తుంది. మొదటిసారిగా దేశంలో జనగణన 1872లో ప్రారంభమైంది. ఇంతకుముందు చివరిసారిగా 2011లో జనాభాను లెక్కించారు. నిజానికి షెడ్యూల్ ప్రకారం 2021లో తిరిగి జనాభా లెక్కింపు ప్రారంభం కావాలి. కానీ, ఆ సమయంలో కోవిడ్ కారణంగా ఇది వాయిదాపడింది. దీంతో ఇప్పుడు జనగణన కేంద్రం మొదలుపెట్టిందిఈసారి భారీ మొత్తం లో, సాంకేతికతను ఉపయోగించి డిజిటల్ విధానంలో కూడా జనగణన చేపట్టనుంది. మొదటి దశలో ఇళ్లను లెక్కిస్తారు. ఆ తర్వాత రెండో దశలో జనాభాను లెక్కిస్తారు. ఈ సారి కులగణన కూడా చేపడతారు. వచ్చే ఆరు నెలలపాటు.. అంటే సెప్టెంబర్ వరకు ఇండ్లు, వాటి స్థితి, గృహోపకరణాలు వంటి వి లెక్కిస్తారు. ఈ సారి కులగణన కూడా చేపడతారు. మొదటివిడత జనగణనకు రిఫరెన్స్ డేట్ మార్చి 1, 2027. కానీ, జమ్మూ కాశ్మీర్, లడాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచు

వివరాలు2లో..

# జూన్‌లో తల్లికి వందనం




**పైపులైన్ ద్వారా గ్యాస్ వస్తే రెండు నెలలకోసారి ఖాతాలో రూ.200**

**రాజధాని అమరావతిని ఇంచ్ కూడా కదిలించలేరు**

**చేనేతలకు అండగా ఉంటాం**

**వింజమూరు ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**


నెల్లూరు : జూన్‌లో తల్లికి వందనం ఇస్తామని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు తెలిపారు. రాబోయే రోజుల్లో పైపు లైన్ల ద్వారా గ్యాస్ వస్తే లబ్ధిదారుల ఖాతాలో రెండు నెలలకోసారి రూ.200 చొప్పున వేస్తామని ప్రకటించారు. సంవత్సరానికి రూ.2,400 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అమరావతిని ఒక్క ఇంచ్ కూడా కదిలించలేరని, ఇదే శాశ్వత రాజధానని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా

వివరాలు2లో..

# అమరావతికి లోక్‌సభ ఓకే

న్యూఢిల్లీ : రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ సవరణ చట్టం పేరుతో ఈ బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరారు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బిల్లుపై చర్చను ప్రారంభించారు. వైసిపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపిలు పాల్గొన్నారు. బిల్లుపై చర్చ అనంతరం మూజువాణి ఓటుతో సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. గురువారం నాడు అమరావతి బిల్లు రాజ్యసభ ముందుకు రానుంఇప్పటికీ పెండింగ్‌లోనే ప్రత్యేకహోదా : ఠాకూంకాంగ్రెస్ ఎంపి

వివరాలు2లో..



# వాణిజ్య సిలిండర్ రూ. 195 పెంపు

**విమాన ఇంధన ధరలు రెట్టింపు -ఇండిగో చార్జీల బాదుడు**




న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు భారత్‌లో ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. బుధ వారం ప్రభుత్వరంగ చమురు సంస్థలు 19, 5 కిలోల కమర్షియల్ సిలిండర్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. 5 కిలోల చిన్న సిలిండర్ ధర ను రూ. 51 పెంచగా, 19 కిలోల సిలిండర్ ధరను రూ. 195కు పెంచాయి. దీంతో కొత్త ధరతో వాణిజ్య సిలిండర్ రూ. 2,000లకు పెరిగింది. దేశరాజధాని ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ఢిల్లీలో రూ. 2,078.50, ముంబైలో రూ. 2,031, చెన్నైలో రూ. 2246.50, కోల్‌కతాలో రూ. 2208, హైదరాబాద్‌లో రూ. 2,321కు చేరుకుంది. పశ్చి మాసియా దేశాల్లో యుద్ధం ఆరంభమైనప్పటి నుంచి ప్రపంచ చమురు ధర లు 50 శాతానికి పెరిగాయి. కీలక ఇం ధన మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేయడం, నౌకలను అడ్డుకోవడంతో ఇంధన సంక్షోభం తలెత్తింది. చమురు ధరల పెరుగుదల కారణం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సవరించాల్సి వచ్చింది. పెంపు హోటళ్లు, రెస్టారెంట్లు, పరిశ్రమలతో సహా వాణిజ్య రంగాన్ని ప్రభావితం చేస్తున్నప్పటికీ, గృహ వినియోగదారులకు ప్రస్తుతానికి మినహాయింపు లభించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) వంటి ప్రధాన చమురు కంపెనీలు, అంతర్జాతీయ బెంచ్‌మార్క్, కరెన్సీ మార్పిడి రేట్లను పరిగణనలోకి తీసుకొని, ప్రతి నెలా ఒకటో తేదీన ఈ రేట్లను సవరిస్తాయి. కాగా కొత్త ఆర్థిక సంవత్సరం తొలిరోజే సిలిండర్ ధరల బాంబు పేలడంతో మున్ముందు మరిన్ని వడ్డింపులు ఉండొచ్చని భావిస్తున్నారు. టికెట్ల ధరలు పెంచిన ఇండిగో..యుద్ధం ప్రభావం ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్‌పై పడింది. తొలిసారి రికార్డు స్థాయిలో ధర పెరిగి రూ. 2 లక్షల మార్క్ దాటింది. దీంతో విమాన ప్రయాణికులపై ఈ భారం పడనుంది. ఏటీఎఫ్ ధరలను చమురు సంస్థలు సవరించాయి. కిలో లీటర్ ఏటీఎఫ్ ధర రూ. 1,10,703 పెరిగి ఢిల్లీలో రూ. 2,07,341కి చేరింది. గతంలో

వివరాలు2లో..

## కమనీయం కోదండరాముని కల్యాణం

**పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



కడప ఒంటిమిట్ట : నవ్యాంధ్ర భద్రాద్రి ఒంటమిట్టలో బుధవారం రాత్రి శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు జిల్లా, రాష్ట్ర నలుమూల నుండి యాత్రికులు భారీగా విచ్చేశారు. కడప రోడ్డులో విశాలమైన మైదానంలో భారీ పందెళ్లు వేశారు. పూల మరిమళాలు, విద్యుత్ కాంతులు, దీపాలతో కల్యాణ వేదికను

వివరాలు2లో..

## అన్నిటిపైనా విచారణ జరిపిస్తాం

**అమరావతికి వ్యతిరేకం కాదంటూనే జగన్ కొత్త ప్రతిపాదన**

**దేశంలోనే అతిపెద్ద కుంభకోణం**

**నిధులన్నీ ఒకేచోట పెడితే ఇతర ప్రాంతాలకు నష్టం**



అమరావతి : అమరావతికి వ్యతిరేకం కాదంటూనే ప్లాన్–బి పేరిట వైసిపి అధినేత జగన్ కొత్త ప్రతిపాదన చేశారు. తాడేపల్లిలో వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన పోర్టు సిటీ మచిలీపట్నం, విజయవాడ, గుంటూరుల హైవేలను కలుపుతూ కొత్త రాజధానిని

వివరాలు2లో..

## వాణిజ్య సిలిండర్ రూ. 195 పెంపు

మొదటి పేజి తరువాయి

కిలో లీటర్ కు రూ. 96,638 ఉండగా, ప్రస్తుతం 114.5 శాతం మేర పెరుగుదల నమోదైందిఈ పెంపును పాక్షికంగా, దశలవారీగా మాత్రమే బదిలీ చేశామని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దేశీయ విమానయాన సంస్థలకు ఈ పెంపు 8.5 శాతం మాత్రమే వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది. ఎయిర్‌లైన్ నిర్వహణ వ్యయాల్లో 40 శాతం ఇంధన ధరలకే వెచ్చించాల్సి వస్తుంది. ఏటీఎఫ్ ధరల పెరుగుదలతో విమాన టికెట్ల ధరల పెంపుదలను ఇండిగో సంస్థ ప్రకటించింది. దేశీయ సర్వీసులకు రూ. 275 నుంచి రూ. 950 పెంచుతున్నట్లు, అంతర్జాతీయ సర్వీసులకు రూ. 900 నుంచి రూ. 10,000కు పెంచుతున్నట్లు ప్రకటించింది.

## తొలివిడత జనగణన మొదలు

మొదటి పేజి తరువాయి

కురిసే, వాతావరణం అనుకూలించని ప్రాంతాలకు మాత్రం రిఫరెన్స్ డేట్ అక్టోబర్ 1, 2026. అలాగే, వేర్వేరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు తొలి విడత జనగణన వేర్వేరుషెడ్యూల్స్ ఉంది. రెండోదశ.. అంటే జనాభా లెక్కింపు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభమవుతుంది. ఎప్పట్లాగే శీతల ప్రాంతాలైన జమ్మూ కశ్మీర్ వంటి రాష్ట్రాల్లో మా త్రం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచే జనగణన ప్రారంభమవుతుంది. మొబైల్ యాప్ ద్వా రా వివరాలు సేకరిస్తారు. 16 భారతీయ భాషల్లో వివరాలు నమోదు చే యవచ్చు. ఈ జనగణన కోసం కేంద్ర ప్రభుత్వం రూ.11,718 కోట్లు కేటాయించింది. తొలి విడతలో ఎన్యుమరేటర్లు ప్రజలను 33 ప్రశ్నలు అడుగుతారు. అంటే 33 అంశాలకు సంబంధించి వివరాలు సేకరిస్తారు. జనగణనలో సేకరించే వివరాల్ని రహస్యంగా ఉంచుతారు. జనాభా లెక్కల ఆధారంగా ప్రభుత్వ పథకాల వర్తింపు ఉండదు. ప్రజల నుంచి ఎలాంటి డాక్యుమెంట్లను సేకరించరు.

## అమరావతికి లోక్‌సభ ఓకే

మొదటి పేజి తరువాయి

మాణిక్కం ఠాకూర్ చర్చను ప్రారంభిస్తూ అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్నారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయాలని కోరారు. అమరావతి కేవలం రాజధాని కాదని, కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష అని అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందన్నారు. ప్రత్యేక హోదాపై పార్లమెంట్ సాక్షిగా నాటి ప్రధాని హామీ ఇచ్చారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ కలిపి హామీ ఇచ్చాయని గుర్తు చేశారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం పూర్తి సహకారం ఇవ్వాలన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని అన్నారు.రూపాయి ఖర్చు లేదు : పెమ్మసాని చంద్రశేఖంఅమరావతికి రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాలు వచ్చాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అమరావతి అంటే తనకు ఎమోషన్ అని, అందుకే తెలుగులో మాట్లాడతున్నాని అన్నారు. బిల్లుపై మాట్లాడటం అమరావతి బిడ్డగా గర్విస్తున్నట్లు అన్నారు. అమరావతి రైతులకు, మహిళలకు అభినందనలు తెలియజేశారు. రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాలు అమరావతి కోసం సమీకరించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబుపై ప్రజలు పెట్టుకున్న నమ్మకమే అమరావతి అని వెల్లడించారురైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారు? : మిథున్‌రెడ్డిరాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారు ? అని వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుత స్థితిలో బిల్లుకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాజధాని నిర్ణయం రాష్ట్ర ఇష్టమని, గతంలో హైకోర్టుకు కేంద్రం అఫిడవిట్ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర సభ్యులు ప్రత్యేక హోదా, పోలవరం నిధులపై మాట్లాడితే బాగుండేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు అమరావతి రైతులకు ప్లాట్లు ఇవ్వలేదని విమర్శించారు. మోసపోయామని ఆవేదనతో ఒక రైతు మంత్రి ఉన్న మీటింగ్లోనే కుప్పకూలిపోయాయి, చనిపోయారని గుర్తుచేశారు. 'అమరావతిపై కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.5 వేల కోట్లే ఖర్చు చేసింది. రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో బిల్లులో పెట్టాలి. రాజధాని కోసం వేల ఎకరాలు తీసుకోవాల్సిన అవసరం ఏముంది?. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు?. 50 వేల ఎకరాలు ఉండగా, మరో 50 వేల ఎకరాలు కావాలంటున్నారు. అదనపు భూసేకరణ ఎందుకు?. రాజధాని విషయంలో చంద్రబాబుకు స్పష్టత లేదు' అని అన్నారుఅమరావతే ఏకైక రాజధాని: బాలశౌరిఅమరావతే ఏకైక రాజధాని అని జనసేన ఎంపి బాలశౌరి అన్నారు. అందుకే ఈ బిల్లుకి మద్దతు తెలుపుతున్నామన్నారు. రాజధాని విషయంలో గత ప్రభుత్వం చాలా ఇబ్బందులను సృష్టించిందని ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ప్రజలంతా దాన్ని నమ్మి, తమకు ఓట్లు వేశారని చెప్పారు. ప్రజల మద్దతు ఉన్న అమరావతిని రాజధానిగా ఉంచాలని అన్నారు.

## రష్యాలో కూలిన సైనిక విమానం



మొదటి పేజి తరువాయి

జరిగిందని రష్యా రక్షణశాఖ ప్రకటించింది. విమానంపై దాడి జరిగినట్లుగా వస్తున్న ఆరోపణల కొట్టిపడేసింది. అయితే దీనిపై దర్యాప్తు చేస్తోంది. క్రిమియాను రష్యా 2014లో స్వాధీనం చేసుకుంది. ఇదే ప్రాం తం మీద ప్రమాదం జరగడం గమనా ర్హం. ఏఎన్ సోవియట్ కాలంనాటి విమా నం. దీనిని ప్రధానంగా సైనిక అవసరాల కోసం, మధ్యస్థ దూరాలకు బరువైన సరుకులను, తక్కువ సంఖ్యలో ప్రయాణికులను రవాణా చేసేందుకు ఉపయోగిస్తారు.

# జూన్‌లో తల్లికి వందనం

మొదటి పేజి తరువాయి

వింజమూరులో పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సభలో ఆయన ప్రసంగించారు. జూన్ వస్తుందని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ రూ.15 వేల చొప్పున తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లో జమచేస్తామన్నారు.వైసిపి ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరుతో అమరావతిని చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదన్నారు. బుధవారం లోక్‌సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందిందని, గురువారం రాజ్యసభలో కూడా ఆమోదం పొందను ందని తెలిపారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా అందజేస్తు న్నామన్నారు. రాష్ట్రంలో ఐదు చోట్ల హ్యాండ్లూం క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తన రాజకీయ జీవితంలో జగన్ మోహన్‌రెడ్డి వంటి నాయకుడిని, వైసిపి వంటి పార్టీని చూడలేదన్నారు. మరోసారి అలాంటి వ్యక్తులకు ఎక్కడా చోటు ఇవ్వకూడదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపించామన్నారు. స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయిందన్నారు. వంట కష్టాలు తీర్చడానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగఅందజేస్తున్నామని తెలిపారుఈ ఏడాది 'వెలుగొండ'ను పూర్తి చేసి ఉదయగిరికీ నీరందిస్తావెలుగొండ ప్రాజెక్టును ఈ ఏడాది పూర్తి చేసి ఉదయగిరికీ నీరిస్తామని చంద్రబాబు ప్రకటించారు. గోదావరి పుష్కరాల కంటే ముందు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, కృష్ణా, నాగార్జునసాగర్, శ్రీశైలం, నల్లమల్ల సాగర్ నీటిని ఉదయగిరికీ తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలున్నాయని, పేదల జీవితాలు మారడం లేదని పేర్కొన్నారు. కోటేశ్వర్లు పెరుగుతున్నా అదే స్థాయిలో పేదలు పెరుగుతున్నారన్నారు. పి-4లో భాగంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తామన్నారు. డబ్బున్నవారు పేదలకు సాయం చేసేలా కార్యక్రమం నిర్వహిస్తు న్నామని వివరించారు. 25 వేల కుటుంబాలను అదాని దత్తత తీసుకున్నారని తెలిపారునెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున అభివృదినెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోందని, ఇక్కడ పరిస్థితులు మారిపోతాయని చంద్రబాబు అన్నారు. రామాయపట్నం పోర్టు, లక్ష కోట్ల రూపాయలతో బిపిసిఎల్, ఇండోసోల్, నాలుగు వేల ఉద్యోగాలొస్తాయని తెలిపారు. ఉదయగిరిలో రెండు ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నామని, రూ.500 కోట్లతో రక్షణ సామగ్రి తయారీ పరిశ్రమ, మానవ రహిత విమానాలు తయారీ కేంద్రం ప్రారంభించామన్నారు. ఒకప్పుడు ఉదయగిరి నుంచి వలసలు వెళ్లారన్నారు. ఇప్పుడు ఇక్కడకి వచ్చి పరిశ్రమలు పెట్టాలని పిలుపునిచ్చారు. రూ.30 వేల కోట్లతో ఇఫ్కో సెజ్ వస్తుందని, 80 వేల మందికి ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని అన్నారు. ప్రజా వేదిక ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలను నిర్లక్ష్యం చేసే అధికారులు, పార్టీ నాయకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారచేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సర్టిఫికెట్లు అందజేతఈ సభలో చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సర్టిఫికెట్లను చంద్రబాబు అందజేశారు. అంతకు ముందు ఉదయగిరి వచ్చిన ఆయన ఎస్‌సి కాలనీకి వెళ్లారు. యరగొర్ల బాలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు వితంతు పింఛను అందజేశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తన చిన్న కుమారుడు బాలరాజు కాలేయ సమస్యతో బాధపడుతున్నారని సిఎం దృష్టికి ఆమె తీసుకొచ్చారు. ప్రభుత్వం నుంచి వైద్యసేవలందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: దేశంలో వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) వసూళ్లు సరికొత్త రికార్డును సృష్టించాయి. భారీగా పన్ను వసూళ్లు జరగడంతో మార్చిలో తొలిసారిగా రూ.2,00,0 64 కోట్లకి చేరుకుంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చేసిన అధికారిక డేటా ప్రకారం మార్చిలో స్థూల జీఎస్టీ వసూ ళ్లు రూ.2,00,064 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో వసూలైన రూ. 1,83,845 కోట్లతో పోలిస్తే ఇది 8.8 శాతం అధికం. దేశీయంగా స్థిరమైన ఆదాయంతో పాటు దిగుమతులపై పన్ను వసూళ్లు గణనీయంగా పెరగడమే ఇందుకు ప్రధాన కార ణంగా నిలిచిందిదిగుమతులపై పన్నుల రాబడి ఏకంగా 17.8 శాతం పెరగగా, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇక రీఫండ్లను సర్దుబాటు చేసిన తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు మార్చిలో రూ. 1,77,990 కోట్లుగా నమోదయ్యాయి. ఇది గతేడాదితో పోలిస్తే 8.2 శాతం ఎక్కువ.మొత్తం 2025- ఆర్థిక సంవత్సరంలోనూ జీఎస్టీ వసూళ్లు సానుకూల వృద్ధినికనబరిచాయి.ఈ ఏడాది స్థూ ల వసూళ్లు 8.3 శాతం వృద్ధితో రూ. 22.27 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024 ఇవి రూ. 20.55 లక్షల కోట్లుగా ఉన్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.భారత ఆర్థిక వ్యవస్థ సుమారు 7 శాతం జీడీపీ వృద్ధితో ముందుకు సాగుతున్న తరుణంలో జీఎస్టీ వసూళ్లు అదేస్థాయిలో పెరగడం శుభపరిణామమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## అన్నిటిపైనా విచారణ జరిపిస్తాం

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేయాలని అన్నారు. మచిలీపట్నంలోని 'మ' విజయవాడలోని 'వి' గుంటూరులోని 'జియుఎన్-గన్'లను తీసుకుని మావిగన్ అని పేరు పెట్టాలని సూచించారు. ఆ పేరులో 'గన్' ఉందనుకుంటే వేరే పేరు ఏదైనా పెట్టవచ్చని అన్నారు. మచిలీపట్నం నుండి విజయవాడ; విజయవాడ నుండి గుంటూరు మధ్య ఇప్పటికే 110 కి.మీ హైవే ఉందని, ఈ హైవేకు అటుఇటూ క్యాపిటల్ కారిడార్‌గా ప్రకటిస్తే మంచి గ్రోత్ ఇంజిన్ తయారవుతుందని ప్రభుత్వానికి సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో అమరావతి అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున కుంభకోణం జరుగుతోందని, ఒకేచోట రెండు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించడం అంటే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు పూర్తిగా అన్యాయం చేయడమేనని అన్నారు. దీనికి బదులుగా తాము సూచించినట్లు చేస్తే తక్కువ మొత్తం ఖర్చు కావడంతో పాటు, స్కామ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదని చెప్పారు. గతంలోనూ తాము అమరావతిని వ్యతిరేకించలేదని, ఒకేచోట నిధులు ఖర్చు పెట్టడంవల్ల ఉపయోగం లేదనే చెప్పామని అన్నారు. అందువల్లే అభివృద్ధి చెందిన పోర్టుసిటీ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించామని అన్నారు. అమరావతిని శాసన రాజధానిగా కర్నూలును న్యాయరాజధానిగా కొనసాగిస్తామని చెప్పామని తెలిపారు. తనకు ప్రాంతీయ విబేధాలు ఉంటే రాజధానిని రాయలసీమలో పెట్టేవాడినని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి వరకూ ఉన్న టెండర్లను రద్దుచేసిందని, మరలా పాత కంపెనీలకే పనులు అప్పగించిందని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణానికి అమరావతి వేదికవుతోందని చెప్పారు. . సెక్రటేరియట్ 1, 2 టవర్ల నిర్మాణంలో 2018లో రూ.932 కోట్లు కాంట్రాక్టు వ్యయంకాగా ప్రస్తుతం రూ.1423 కోట్లకు పెంచారని, పైగా ఇసుక, జిఎస్‌టి, ఎన్‌ఎసి, ఇతర పన్నులు అన్నీ ఉచితమని, వీటిరూపంలో రూ.275 కోట్లు అంటే మొత్తంగా రూ.1762 కోట్లకు చేరిందని పేర్కొన్నారు.గతంలో ఉన్న కాంట్రాక్టరే ఇప్పుడూ పనులు చేస్తున్నారని, టెండర్ల రద్దుపేరుతో అంచనాలు పెంచి వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. అలాగే 3,4 టవర్లు, జిఎడి ఇచ్చినా చదరుపు అడుగు రూ.11 వేల నుండి రూ.14 వేలు ఖర్చవుతోందని తెలిపారు. తెలంగాణా సెక్రటేరియట్ రూ.615 కోట్లు, పార్లమెంటు భవనం రూ.970కోట్లతో కట్టారని, ఎపిలో అసెంబ్లీ కోసం రూ.1449 కోట్లు, హైకోర్టు కోసం రూ.1480 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కొండవీటివాగు వద్ద ఫ్లైఓవర్ కోసం కిలోమీటర్లుకు రూ.170 కోట్లు ఖర్చు పెడుతున్నారని అన్నారు. అమరావతిలో ఆరులైన్ల రోడ్డుకు కిలోమీటరుకు రూ.53 కోట్లు పెడుతున్నారని, జాతీయ రహదారి విభాగమే కిలోమీటరుకు రూ.25 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. అయితే రెండు లక్షల కోట్లు ఖర్చు చేయలేని చంద్రబాబునాయుడు దాన్నుండి బయటపడేందుకు అసెంబ్లీ తీర్మానం పేరుతో డైవర్షన్ చేస్తున్నారని అన్నారు. అమరావతి సెల్ఫ్‌ఫైనాన్స్ ప్రాజెక్టు అని చెబుతూ రూ.47 వేల కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. సెల్ఫ్ ఫైనాన్స్ పక్కకుపోయి అప్పులు మాత్రమే మిగిలాయని, ఈ దోపిడీకి సంబంధించిన అంశాలన్నీ త్వరలోనే బయటకు వస్తాయని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వీటిపై విచారణ చేయిస్తామని, బాధ్యులను శిక్షిస్తామని, అన్నీ ప్రజల ముందు పెడతామని అన్నారు. రాష్ట్ర రాజధానులకు ఇప్పటి వరకూ ఎక్కడా కేంద్రం చట్టబద్ధత ఇవ్వలేదని, ఇప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేస్తే ఇదే అసెంబ్లీలో మరలా తీర్మానం చేయలేమా అని అన్నారు.గతంలోనే రాజధాని కేంద్రం పరిధిలోలేదని రాష్ట్ర హైకోర్టుకు కేంద్రం వివరణ కూడా ఇచ్చిందని జగన్ తెలిపారు.

## కమనీయం కోదండరాముని కల్యాణం


అలంకరించారు. అంతకు మునుపు శ్రీ సీతారాముల స్వామివారిని ఆలయం నుండి ఊరేగింపుగా కల్యాణ మండపం వద్దకు తీసుకొచ్చారు. వేదపండితులు ముందుగా ప్రత్యేక పూజలను నిర్వహించి ఎదుర్కోలు కార్యక్రమాన్ని కొనసాగించారు. మా వంశం గొప్పదంటే మా వంశమే గొప్పదని వేదపండితులు కొంతమంది సీతమ్మ వైపు, మరికొందరు రామయ్య వైపు చేరి వేడుకను నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల కల్యాణం కమనీయంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు కల్యాణం నిర్వహించారు. కల్యాణ వేదిక వద్ద సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ప్రజా రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తాం : చంద్రబాబుప్రజా రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద యాత్రికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్టలోని ప్రాచీన శ్రీ కోదండ రామాలయాన్ని టిటిడి ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఒంటిమిట్ట శ్రీరాముడు, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో రాష్ట్రంలో రామరాజ్యం స్థాపన జరుగుతుందని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రీరాముడు, శ్రీవారి ఆశీస్సులు కోరానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాత్రి ఒంటిమిట్టలోని టిటిడి గెస్ట్‌హౌస్‌లో బసచేశారు. గురువారం ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లో విజయవాడకు వెళ్లనున్నారు. కల్యాణోత్సవంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు, అదనపు ఇఒ సిహెచ్.వెంకయ్య చౌదరి, జెఇఒలు శరత్, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ కె.వి.మురళీకృష్ణ, కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి నచికేత్ విశ్వనాథ్, కడప, కమలాపురం, మైదుకూరు ఎమ్మెల్యేలు మాధవి, పుట్టా సుధాకర్ యాదవ్, వరద రాజులరెడ్డి, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిసిసిబి చైర్మన్ సూర్య నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారుశివధనుర్బాలంకారంలో కోదండరాముడ ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్బాలంక ారంలో రాములవారు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా సాగింది. రాత్రి శ్రీ సీతారాముల కల్యాణం తర్వాత గజవాహనంపై శ్రీ సీతారాములు విహరించారు.

## ధరలు పెంచబోం

మొదటి పేజి తరువాయి

డిమాండ్, నిత్యావసరాల లభ్యత వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. ఫిబ్రవరి 28న అమెరికా- ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇరాన్‌లో యుద్ధం ప్రారంభమైందిఅప్పటి నుంచి పశ్చిమ ఆసియా ప్రాంతంలో పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో కేంద్రం మూడోసారి సీసీఎస్ సమావేశాన్ని బుధవారం నిర్వహించింది. గత సమావేశాల్లో అంతర్జాతీయ పరిస్థితులు, ఇంధన సరఫరాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ప్రభుత్వం తెలిపిన ప్రకారం.. దేశానికి ప్రస్తుతం 60 రోజుల క్రూడ్ ఆయిల్ నిల్వలు ఉన్నాయని, మొత్తం నిల్వ సామర్థ్యం 74 రోజులకు సరిపోతుందని, పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి పెరుగుదల ఉండదని, ఎల్పీజీ ధరలు కూడా పెంచబోమని తెలిపిందిఈ ఏడాది ఖరీఫ్ కోసం తగినంత విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. వ్యవసాయ ఇన్‌పుట్స్‌లో ఎటువంటి కొరత లేదని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ ధరలు పెరిగినా, దేశీయ విమాన ప్రయాణ ఖర్చులు పెరగకుండా ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతం నుంచి ఇప్పటివరకు 5.98 లక్షల మంది భారతీయులు తిరిగి వచ్చారని, ప్రస్తుతం 485 మంది భారతీయ నావికులు పర్షియన్ గల్ఫ్‌లో ఉన్నారని, వారందరూ సురక్షితంగా ఉన్నారని ఓడరేవులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ తెలిపిందిగల్ఫ్ ప్రాంతంలో చదువుతున్న భారతీయ విద్యార్థుల విద్యా సంవత్సరం అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. వివిధ దేశాల నుంచి కొత్తగా వస్తున్న సరఫరాలతో ఎల్పీజీ, ఎల్‌ఎన్జీ వనరులను విస్తరిస్తున్నామని, అయితే దేశీయ ఎల్పీజీ ధరలు యథాతథంగా ఉన్నాయని అధికారులు వివరించారు. నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి చర్యలు కూడా చేపడుతున్నామని తెలిపారురాబోయే నెలల్లో విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి తగినంత బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని, అదే సమయంలో గ్యాస్ ఆధారిత ప్లాంట్లకు నిబంధనలను సడలించడం, థర్మల్ స్టేషన్లకు బొగ్గు సరఫరాను పెంచడం వంటి చర్యలు తీసుకున్నారు. ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి వ్యవసాయం, ఎరువులు, షిప్పింగ్, విమానయానం, లాజిస్టిక్స్, ఎంఎస్‌ఎంఈ రంగాలలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. నిత్యావసర వస్తువుల పర్యవేక్షణ, రాష్ట్రాలతో సమన్వయం కోసం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.గత నెల రోజులుగా నిత్యావసర ఆహార పదార్థాల ధరలు పెరగకుండా, స్థిరంగా ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. పౌరులకు కీలక నిత్యావసరాల లభ్యతపై కూడా ప్రధాని మోదీ సమీక్షించారు. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో తప్పుడు సమాచారాన్ని నివారించాలని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచ పరిస్థితుల వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

## ఎసైన్డ్ చట్టం గెజిట్ విడుదల



-అమరావతి : రాష్ట్రంలో అసైన్డ్ భూముల బదిలీలపై నియంత్రణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఎసైన్డ్ లాండ్స్ ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (సవరణ) చట్టం 2026 అధికారికంగా గెజిట్‌లో ప్రచురించింది. న్యాయ విభాగం ద్వారా జారీ చేసిన జిఓ 25 ప్రకారం, ఈ సవరణ చట్టాన్ని ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ప్రచురించనున్నారు. గత నెల 26న గవర్నరు ఆమోదం పొందిన ఈ చట్టం, ఈ నెల ఒకటో తేదీన ప్రజల సమాచారం కోసం గెజిట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ ముఖ్యకార్యదర్శి జి ప్రతిభాదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ చట్టం ద్వారా అసైన్డ్ భూముల అక్రమ బదిలీలను అరికట్టడం, అసలు లబ్ధిదారుల హక్కులను రక్షించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. అయితే, సోలార్ సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ సవరణ చేసింది.

## ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మా గాంధీ పేరుతో పాత పద్ధతుల్లో కొనసాగించాలి



ప్రజాస్వామ్యం/పాచిపెంట ఏప్రిల్: 1 ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మా గాంధీ పేరుతో కొనసాగించాలి. నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి హామీ కూలీలు. వేసవి కారణంగా పని చేసిన చోట ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు,టెంటులు, మంచినీరు మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అవినీతికి తావు లేకుండా కూలీలకు గిట్టుబాటు కూలి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరిన సిపిఎం జిల్లా నేత కోరాడ ఈశ్వర్ రావు. పాచిపెంట మండలం మోదుగ పంచాయతీ గ్రామాల పరిధిలో ఉపాధి హామీ పనులను ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వెలగా పొట్టయ్య సే బి చంద్రయ్య లతోపాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని మార్చేందుకు ప్రయత్నం మానుకోవాలని మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సక్రమంగా పాత పద్ధతిలోనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి భారాలు వేయకుండా పూర్తిస్థాయి బాధ్యత కేంద్రమే భరించాలి అని అన్నారు.కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఉపాధి హామీ పథకం పాత పద్ధతిలో కొనసాగించేలాగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. పని చేసిన చోట మౌలిక సదుపాయాలు పారలు గుణపాలు మెడికల్ కిట్లు పంపిణీ చేయాలని అన్నారు. కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% అనే నిబంధనలు మానుకొని రాష్ట్రం పై భారాలు వేయకుండా కేంద్రమే పూర్తి బాధ్యత పడాలని డిమాండ్ చేశారు.


## పేదలకు ఆర్ధిక భరోసా ఎన్టీఆర్ ఫించన్.

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం ప్రజాస్వామ్యం పేదప్రజలకు కొండంత ఆర్థిక భరోసా, ధైర్యం ఎన్టీఆర్ భరోసా ఫించన్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీమంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్ బోయవీధి, కృష్ణాకోలనీలో కొత్తగా మంజూరైన ఫించన్లను గంటా నూకరాజు బోయవీధి రామాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్నా అభివృద్ధి, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. పేద ప్రజల గుండెచప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఏడుపదుల వయసులో కూడా ఎక్కడా రాజీపడకుండా తనదైన శైలిలో భావితరాల యువత భవిష్యత్ కోసం ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే సంస్థలు ముందుకు వస్తున్నాయంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద ఆ సంస్థలకు ఉండే నమ్మకమని అన్నారు. మహిళలకు రక్షణ, యువతకు ఉపాధి, పేదలకు ఆర్థిక భరోసా, పిల్లలకు తల్లికి వందనంతో పాటు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రం పలు దశబ్దాల పాటు సుభిక్షంగా ఉండాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, కాసరపు పెద్ద ఎల్లాజీ, వాడమొదలు సత్యారావు, కాసరపు చిన్న ఎల్లాజీ, జలగడుగుల మురళి, వియ్యపు పోతురాజు, అప్పికొండ నూకరాజు, ఆవాల సూరిబాబు, అప్పికొండ నర్సింగరావు, వియ్యపు నాయుడు, రేగాని శంకర్, రేగాని శ్రీనివాసరావు, కందుల సుందర్ రావు, పీతల వెంకటరావు, అప్పికొండ సురేంద్ర, మహేష్ రెడ్డితో పాటు సచివాలయం సిబ్బంది శ్రీనివాసరావు, డానియల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గంటాను కలిసిన డైరక్టర్ సుకుమార్



విశాఖపట్నం ప్రజాస్వామ్యం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును స్టార్ డైరక్టర్ సుకుమార్ ఎంవీపీ కాలనీ నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలు వారు మధ్య చర్చకు వచ్చాయి. విశాఖ సినిమా షూటింగ్ లకు అనువైన ప్రదేశమని పేర్కొన్నారు. బ్లాక్ బస్టర్ సినిమాలతో దేశవ్యాప్త క్రేజ్ తీసుకువచ్చిన సుకుమార్ భవిష్యత్ లో మరిన్ని సక్సెస్ ఫుల్ సినిమాలు తియ్యాలని గంటా ఆకాక్షించారు. సుకుమార్ ను శాలువా కప్పి సన్మానించారు. మైత్రి మూవీ మేకర్స్ నవీన్ ఎర్నేని కూడా ఉన్నారు.

# జర్నలిస్టులు తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపు వైద్యారోగ్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్**



(ప్రజాస్వామ్యం) విజయనగరం, ఏప్రెల్ 01 ః జిల్లాలోని పాత్రికేయులంతా తమ ఆరోగ్యంపట్ల శ్రద్ద వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు గత ఐదు రోజులుగా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని, బుధవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాత్రికేయులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు గురించి తెలుసుకున్నారు. తాను కూడా స్వయంగా బిపి, షుగర్ తదితర పరీక్షలను చేయించుకున్నారు. పాత్రికేయులకు రిపోర్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పని ఒత్తిడిలో పడి జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని విస్మరించడం సరికాదని అన్నారు. తమతోపాటు, తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణపైనా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మధ్యవయసు వచ్చిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి వైద్య పరీక్షల కారణంగా శరీరంలో దాగిఉన్న అనారోగ్య లక్షణాలను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా తమ శరీర ఆరోగ్యంపై ఒక అవగాహన కూడా ఏర్పడుతుందని అన్నారు. ఈ శిబిరాన్ని జర్నలిస్టులంతా ఉపయోగించుకొని, తమతోపాటు, కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు చేయించాలని కలెక్టర్ కోరారు.సమాచార శాఖ ఎడి పి.గోవిందరాజులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతోబాటు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జర్నలిస్టులతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా మార్చి 28 నుంచి వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 141 మంది జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో కలిపి 362 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, సుమారు 120 మందికి పరీక్షలు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రతీఒక్కరూ జర్నలిస్టు హెల్త్‌కార్డును పొందాలని సూచించారు. అలాగే అర్హులైన జర్నలిస్టులందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులను అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారుతిరుమల మెడికవర్ ఎండి డాక్టర్ కె.తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ, నిత్యం పనిఒత్తిడితో సతమతం అయ్యే జర్నలిస్టులు, తమ ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదని సూచించారు. పాత్రికేయులకు ఎల్లప్పుడూ తమవంతు సహకారాన్ని అందిస్తామని, మరిన్ని అడ్వాన్స్‌డ్ వైద్య పరీక్షలను నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నామని హామీ ఇచ్చారుజిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు బూరాడ శ్రీనివాసరావు, పిఎస్.ఎస్.వి.ప్రసాదరావు మాట్లాడుతూ, జర్నలిస్టులతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు, సమాచార పౌర సంబంధాల శాఖకు, తిరుమల మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.జీవనరాణి, ఎన్‌టిఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ సాయిరాం, తిరుమల మెడికవర్ సెంటర్ హెడ్ పవన్‌కుమార్, ఐసియు ఇన్‌ఛార్జి డాక్టర్ ఎ.జగదీష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీకిరణ్, డివిజన్ పిఆర్ఓ ఎస్.జానకమ్మ, పిఆర్ఓ మజ్జివాసుదేవరావు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు టి.రాధాకృష్ణ, బల్లమూడి నాగేంద్రప్రసాద్, వై.శ్రీరాములనాయుడు, మజ్జి శివకుమార్, కె.రమేష్‌నాయుడు, బిజిఆర్ పాత్రో, పలువురు పాత్రికేయులు, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.









## పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను

(ప్రజాస్వామ్యం) విజయనగరం పట్టణం 3వ డివిజన్ లో మరియు విజయనగరం మండలం నారాయణపురం గ్రామంలో





లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు మరియు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున గారు.

## జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన విజయనగరం

ప్రజాస్వామ్యం,విజయనగరం :విజయనగరం ఎన్ సి ఎస్ రోడ్డులో గల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జైశ్రీరామ్ నినాదాలతో విజయనగరం మారు మ్రోగింది 41 రోజులపాటు ప్రతిరోజు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత హనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.రామభక్తుడిగా, వాయుపుత్రుడిగా, అంజనీ తనయునిగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చే పంచముఖ ఆంజనేయ స్వామి సన్నిధి భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఆ రామ నామ స్మరణలో తరించింది .హనుమాన్ చాలీసా హనుమంతుని బలాన్ని, బుద్ధిని, రాముని పట్ల భక్తిని కీర్తిస్తుంది. నిత్య పారాయణ వల్ల మానసిక ప్రశాంతత, దైవిక రక్షణ, భయాల నుండి విముక్తి, శని దోష నివారణ కలుగుతాయని, ప్రతికూల శక్తులు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. ఏది చదివితే గ్రహ పీడలతో సతమతమయ్యేవారు ఉపశమనం పొందుతారో, అనారోగ్యంతో బాధపడే వారికి స్వస్థత చేకూరుతుందో, దుష్ట శక్తుల కోరల నుంచి విముక్తి కలిగిస్తుందో అదే హనుమాన్ చాలీసా! అటువంటి హనుమాన్ చాలీసా నిర్విఘ్నంగా 41 రోజులపాటు పారాయణం పూర్తి చేసుకుంది .రాముని కీర్తి ఎంత కాలం ప్రశంసించబడుతుందో అంతకాలం చిరంజీవిగా ఉండమని ఆంజనేయ స్వామిని ఆ రాముడే దీవించాడు .జయ హనుమాన జ్ఞాన గుణసాగర' అంటూ మొదలయ్యే హనుమాన్ చాలీసా పఠించే వారికి జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఎదుర్కోగల మనో నిబ్బరం వస్తుంది. హనుమాన్ చాలీసా చదివే వారికి సానుకూల దృక్పధం లభిస్తుంది.హనుమాన్ చాలీసా చదివితే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.దుష్ట శక్తుల నుంచి



విముక్తి లభిస్తుంది . రోగాలు నశించి పోతాయి, పీడలు హరించిపోతాయి.సంకటాలు తొలగిపోయి, సకల కార్య సిద్ధి కలుగుతుంది.బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది. దుఃఖాలన్నీ దూరమవుతాయి.గ్రహ పీడల వలన కానీ, దుష్ట శక్తుల వలన కానీ కలిగే శోకాలను నివారించే అద్భుతమైన శక్తి కలది హనుమాన్ చాలీసా! గ్రహచార రీత్యా ఏలి నాటి శని, అర్ధాష్టమ శని ఉన్న వాళ్లకు శని బాధల నుంచి ఉపశమనం ఉంటుంది. తీవ్ర రోగాలతో, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి సంజీవని లాగా పనిచేసి ఆయువు, ఆరోగ్యం కలిగి తీరుతాయని శాస్త్ర వచనం.పూర్వజన్మ కృత పాప ఫలితంగా దారిద్ర్యం అనుభవించే వారు హనుమాన్ చాలీసా నిత్య పారాయణతో అష్టైశ్వర్యాలను పొందుతారు.ఇలా ఒకటేమిటి భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠిస్తే మనం ఏది కోరుకుంటే అది ఆ ఆంజనేయ స్వామి తప్పకుండా అనుగ్రహిస్తారనేది పురాణ వచనం .అటువంటి హనుమాన్ చాలీసా పారాయణం 41 రోజులు పాటు విజయవంతంగా కొనసాగేందుకు శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం భక్తులకు అవకాశం కల్పించింది.పారాయణం పూర్తయిన నేపథ్యంలో వేలాది మంది భక్తులు .జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ భారీ ర్యాలీలో పాల్గొన్నారు



భీమునిపట్నం ప్రజాస్వామ్యం బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా తాటితూరు, నగర పాలెం, సామ్య వలస, పంచాయతీ పరిధిలలోని ఇంటింటికి ఉపాధ్యాయులు తిరుగుతూ తల్లిదండ్రులతో మాట్లాడి బడి ఈడు పిల్లలను ముఖ్యంగా 6- 14 ఏళ్ల వారిని ప్రభుత్వ బడి లో చేర్పించడానికి కృషి చేస్తున్నారు.

## ప్రభుత్వ బడల్లో పిల్లలను చేర్పించాలి

అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలపై కరపత్రం ప్రచురించి అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు డి .శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం లో బోధన జరుగుతుందని తెలిపారు పాఠశాల చైర్మన్ బుడుమూరి సోమేశ్వరరావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉన్నారని అలాగే సైన్సు ఉపాధ్యాయులు చంద్రమౌళి మరియు రాజేశ్వరరావు ప్రతిరోజు పాఠశాల ప్రారంభానికి ముందు ఒకగంట ప్రైవేట్ క్లాసులు తీసుకుంటున్నారని తెలిపారు. కనుక మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీ చేసిన గంటా



సింహాచలం, ప్రజాస్వామ్యం స్థానిక గాంధీ నగర్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ప్రతి నెల 65 లక్షల మందికి రూ.2,900 కోట్ల చొప్పున వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 1,58,186 మందికి 58.46 కోట్ల పెన్షన్లు ఇస్తున్నామని వెల్లడించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల ఇచ్చే పెన్షన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, మాజీ కార్పొరేటర్ పీవీ నరసింహం, వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దాకమర్రి వద్ద కారు బీభత్సం

**ఐదుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం మండలం లోని దాకమర్రి జంక్షన్ వద్ద మంగళవారం అర్ధరాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. విశాఖ నుంచి విజయనగరం వెళ్తున్న కారు తొలుత రోడ్డు పక్కన బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులను, అనంతరం రోడ్డు దాటుతున్న మరో ముగ్గురిని వేగంగా ఢీకొట్టిందిఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలవ్వగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం అనంతరం కారు డ్రైవర్ పరారయ్యాడు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నన్ను సీఎంగారు పంపించారు...

**మీ యోగక్షేమాలు తెలుసుకోమన్నారు...**
**---- రామన్నపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి - కొండపల్లి**
**----ఇంటింటికి వెళ్లి అవ్వా, తాతల యోగ క్షేమాలు అడిగిన వైనం**
**---- అరుణమ్మ లాంటి మహిళా నాయకురాళ్లు రాజకీయాల్లోకి రావాలి**
**-----రామన్నపేటపై వరాల జల్లు**



ప్రజాస్వామ్యం / గజపతినగరం : " ఓ అవ్వా.. ఓ తాత ఎలా ఉన్నారు.. మీరు కులాసానా.. నన్ను మీ దగ్గరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పంపించారు.. మీకు పెన్షన్ ఇవ్వడంతో పాటు మీ యోగక్షేమాలు తెలుసుకోమన్నారు " అంటూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవ్వా, తాతలు, వికలాంగ బాలురను ప్రేమగా పలకరిస్తూ.. వారి కుటుంబ సభ్యులను ఆప్యాయతతో పిలుస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గజపతినగరం మండలంలోని రామన్నపేటలో బుధవారం ఉదయం మంత్రి పర్యటించారు. గ్రామస్తులు మేళతాళాలతో మంత్రికి ఎదురుగా వచ్చి తీసుకువెళ్లగా... మహిళలు హారతులు పట్టి భారీ ఎత్తున స్వాగతం పలికారు. సీసీ రహదారుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కొండపల్లి అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి స్వయంగా పెన్షన్లు అందించడంతో పాటు గ్రామంలో పలువురిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అవ్వాతాతల ఇళ్లతో పాటు వికలాంగ బాలుడి ఇంటికి వెళ్లి అతడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఓ అవ్వకు పెన్షన్ ఇవ్వడంతో పాటు ముఖ్యమంత్రి గారు నన్నే మీ దగ్గరకు వెళ్లి పెన్షన్ ఇవ్వడంతో పాటు మీరు ఎలా ఉన్నారో ? తెలుసుకోమని పంపారు అనడంతో ఆ అవ్వ కళ్లల్లో ఎక్కడా లేని ఆనందం వెల్లివిరిసింది. అవ్వా, తాతలకు, వికలాంగులకు స్వయంగా తానే పెన్షన్లు ఇవ్వడం.. వాళ్ల కళ్లల్లో ఆనందం చూడడం జీవితంలో మర్చిపోలేని క్షణం అని మంత్రి తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ నన్ను గెలిపించాక తొలిసారి ఈ గ్రామానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రావడం ఆనందంగా ఉందన్నారు.



**అరుణమ్మ లాంటి మహిళా నాయకత్వం రావాలి :**

రాజకీయాల్లోకి మహిళా నాయకత్వం రావాలని... చంద్రబాబు 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల స్ఫూర్తితో ఎంతో మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చి సక్సెస్ అయ్యారని మంత్రి తెలిపారు. గ్రామానికి చెందిన అరుణమ్మ వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఇబ్బందులు పడ్డా.. ఆడపిల్లల తల్లి అయినా.. రాజకీయంగా ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్నా పోరాట పటిమతో



ఇక్కడ నిలదొక్కుకుని నాయకురాలిగా ఎదిగారని ప్రశంసించారు. సమాజం ఎదగాలంటే ఎలా మంచి చేయాలో ఆమెకు తెలుసుకాబట్టే ఈ రోజు ఓ మంచి నాయకురాలిగా గ్రామాన్ని ముందుకు నడిపిస్తున్నారని మంత్రి కొనియాడారు.

**రామన్నపేటకు మంత్రి వరాల జల్లు :**

రామన్నపేట గ్రామానికి మంత్రి కొండపల్లి వరాల జల్లు కురిపించారు. గ్రామస్తుల కోరిక మేరకు త్వరలోనే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు హామీ ఇచ్చారు. అలాగే పంచాయతీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడంతో పాటు వెంటనే మంచినీటి కోసం రెండు బోర్లు వేయిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ స్మశాన వాటికతో పాటు ఎస్సీ కాలనీలో కొత్త కరెంటు పోల్స్ ఏర్పాటుకు ఎస్టిమేట్స్ వేయిస్తున్నట్టు తెలిపారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను రామన్నపేట గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్, పార్టీ నాయకురాలు ఆర్ .అరుణ, జి.గోవింద, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యువత భవిష్యత్తుకు ప్రాధాన్యం

**విద్యార్థులు క్రమశిక్షణతో ముస్తాబు కావాలి**
**ఆరోగ్య సేవల మెరుగుపరచాలి**
**జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



ప్రజాస్వామ్యం / పాచిపెంట, ఏప్రిల్ 1: యువత భవిష్యత్తుకు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అధిక ప్రాధాన్యనిస్తామని జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పాచిపెంట మండలంలో జాయింట్ కలెక్టర్ బుధవారం పర్యటించారు. ముందుగా పాంచాలి జడ్పీహెచ్ స్కూల్ వద్ద జరుగుతున్న ' కెరియర్ మొబైల్ ఫెస్ట్ 2026 'లో పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తుకు ముస్తాబు కావాలన్నారు. చదువుతో పాటు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. యువత తమ ఆసక్తి, అర్హతలకు అనుగుణంగా కెరియర్ ఎంపిక చేసుకునేలా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని జేసీ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, శిక్షణ సంస్థలు సమన్వయంతో మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం గురువినాయుడు పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జేసీ సందర్శించి, అక్కడ వైద్య సిబ్బంది హాజరు, అందిస్తున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఇంటి ముంగిటకే**

## 'ఎన్టీఆర్ భరోసా'.. పింఛన్లు

**ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరించి పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 01: వృద్ధాప్యంలో ఎటువంటి ఆధారం లేని వారికి 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లు కొండంత అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ఈ భరోసా వల్ల వృద్ధులకు సమాజంలో, కుటుంబంలో గౌరవం పెరుగుతోందని గుర్తుచేశారు. పార్వతీపురం మునిసిపాలిటీ పరిధిలో గల అగ్రహారం వీధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరించి పింఛన్లను అందించారు. కార్యక్రమంలో భాగంగా అవ్వాతాతల ముంగిటకు స్వయంగా వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి, పింఛను సొమ్మును అందజేశారు. కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఈ పింఛను ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అలాగే వితంతువులకు, దివ్యాంగులకు, చేనేత కార్మికులకు, మత్స్యకారులకు ఈ పింఛను కొండంత భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, మున్సిపల్ కమిషనర్ డి పావని, మెప్మా పీడీ నాగభూషణరావు, డిఆర్డిఏ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**వాణిజ్య సముదాయాలు శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 01: వాణిజ్య సముదాయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని పార్వతీపురం మున్సిపల్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి వ్యాపారులకు సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమంలో భాగంగా కొనుగోలుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ?ఈ సందర్భంగా వ్యాపారులు భవనాల శిథిలావస్థ, అపరిశుభ్రత మరియు ఆక్రమణల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, షాపింగ్ కాంప్లెక్స్‌లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మరియు ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భద్రత కోసం దుకాణదారులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ డి పావని, మునిసిపల్ అధికారులు సిబ్బంది, వ్యాపారవేత్తలు తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి**

ప్రజాస్వామ్యం /విజయనగరం:జిల్లాలో రెవెన్యూ సంబంధిత సేవలు, భూ సర్వే ప్రక్రియ మరియు ప్రజల దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు మరింత వేగంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అధికారులతో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి, మార్చి కి సంబంధించిన మ్యుటేషన్లకు ఐదు రకాల కరెక్షన్స్ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలన చేశాకే, వాస్తవ స్థితిగతుల ఆధారంగా కరెక్షన్స్ చేయాలని స్పష్టం చేశారు. మార్చి 31వ తేదీ నాటికి జిల్లాలో అందిన 22ఏ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షిస్తూ, పెండింగ్‌లో దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రెండు రోజుల్లో ఫారం 8 జారీ పూర్తి కావాలన్నారు. ఐవీఆర్ఎస్ సర్వేపై సమీక్షించారు. ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేవిధంగా






సేవలను అందించాలని ఆదేశించారు. అన్నిరకాల సేవలపైనా 90 శాతం కంటే పైబడే సంతృప్తి వ్యక్తం కావాలని, ఆదిశగా పనితీరు ఉండాలని స్పష్టం చేశారు జాయింట్ కలెక్టర్ ఎస్. సేథు మాధవన్ మాట్లాడుతూ, వివిధ దశల్లో ఉన్న వెబ్‌ల్యాండ్ పోర్టింగ్ పనులను గడువులోగా పూర్తి చేయాలని తహశీల్దార్లను ఆదేశించారముఖ్యంగా ఫేజ్-4 పరిధిలోని 126 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ 96,779.71 ఎకరాల వరకు పూర్తయిందని, మిగిలిన వెక్టరైజేషన్ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారుజిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ఈ-కేవైసీ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పాస్ పుస్తకాలు అందేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. కుల ధృవీకరణ పత్రాల సుమోటో వెరిఫికేషన్, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ, మరియు పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని, పౌర సరఫరాల విషయంలో రైస్ కార్డుల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కేఆర్ఆర్సి ఎస్డీసీ ఈ.మురళి, ఆన్లైన్ ద్వారా ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజన ప్రాంతాల్లో మోడల్ విలేజ్ నిర్మాణం

**గదబ, సావర తెగలకు ఐదు లక్షలతో పక్కా ఇల్లు**



ప్రజాస్వామ్యం/పాచిపెంట, ఏప్రిల్ 01: కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీశీూ) ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలక అడుగు పడింది. ముఖ్యంగా అంతరించిపోతున్న గిరిజన తెగలు (్రూు+) నివసించే గ్రామాలను 'మోడల్ విలేజ్'లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇల్లు లేని గదబ, సావర వంటి తెగలకు చెందిన గిరిజనులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి ?5 లక్షల రూపాయలకేటాయించనున్నారు. ఈ ఇళ్లను ఆధునిక పద్ధతులతో పాటు, గిరిజన ఆచారాలకు అనుగుణంగా ఉండే పాత కాలపు ఇంటి నమూనాలో (ట్రైబల్ ఆర్కిటెక్చర్) నిర్మించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. కనీసం 50 ఇళ్లు ఒకే చోట ఉండే గ్రామాలను ఎంపిక చేసి, అక్కడ పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి మోడల్ విలేజ్‌గా మార్చనున్నారుఈ పథకం అమలులో భాగంగా, పాచిపెంట మండలంలోని మంచాడవలస గ్రామాన్ని అధికారులు ప్రాథమికంగా ఎంపిక చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికే ఈ గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో మాట్లాడారు. అక్కడ నివసిస్తున్న వారి ప్రస్తుత పరిస్థితులు, ఇళ్ల అవసరం మరియు భౌగోళిక వాతావరణాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు. ?త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి స్థాయి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (్రూు) ద్వారా ఉన్నతాధికారులకు వివరించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## చెరువుల రక్షణకు పటిష్ట చర్యలు

**ఆక్రమణలపై ఉక్కుపాదం-జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ?ఏప్రిల్ 01, జిల్లాలో జలవనరుల పరిరక్షణ మరియు చెరువుల రక్షణ ధ్యేయంగా నిర్వహించిన వాచ్ డాగ్ కమిటీ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇరిగేషన్, పంచాయతీ రాజ్, టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లతో జరిగిన ఈ సమీక్షలో చెరువుల ఆక్రమణల నివారణపై స్పష్టమైన ఆదేశాలు జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి జారీ చేశారుజిల్లాలోని 2,900 చెరువులకు ట్రెంచింగ్ మరియు బయో-ఫెన్సింగ్ పనులు మంజూరైనట్లు పి.డి. డ్వామా వెల్లడించారు. ఇరిగేషన్ ఏ.ఈ.లు వెంటనే రంగంలోకి దిగి అన్ని చెరువులను తనిఖీ చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే వాటిని గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెరువులను ఆక్రమించిన వారికి తక్షణమే నోటీసులు జారీ చేసి, తహసీల్దార్ ద్వారా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం నాలుగు కీలక శాఖలు కలిసి పనిచేశాయి. ఈ 105 చెరువుల పరిధిలో ఇప్పటివరకు 43 మంది ఆక్రమణదారులను గుర్తించి, వారిని విజయవంతంగా తొలగించినట్లు ధృవీకరించారు. మామిడిపల్లి సబ్ డివిజన్ వెంగళరావు సాగరం ప్రాజెక్టు, సాలూరు మండలం సంబంధించి సబ్ డివిజన్



కాంపౌండ్ లో గల అక్రమ కట్టడాలను సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు మరియు వారి స్టాఫ్ అదేవిధంగా తాసిల్దారు వారు మరియు వారి యొక్క సిబ్బందితో కలిసి సంబంధిత అక్రమాలను తొలగించడం బుధవారం విజయవంతంగా తొలగించారు. ?ప్రభుత్వ భూములను, ముఖ్యంగా జలవనరులను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, ఇరిగేషన్ మరియు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఆక్రమణలను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేసారు.

**మంచితనం ముసుగులో**

## అనైతిక కార్యకలాపాలు

శ్రీకాకుళం : పేద కుటుంబాలకు చెందిన బాలికలతో వివాహేతర బంధం కొనసాగించడానికి ఓ వ్యక్తి మంచితనం ముసుగు వేసుకున్నాడు. మత్తు పదార్థాలు అలవాటు చేసి రహస్యంగా వీడియోలు చిత్రీకరించి వాటిని బహిర్గతం చేస్తానని బెదిరింపులకు పాల్పడుతూ అనైతిక కార్యకలాపాలు సాగిస్తున్నాడు. జిల్లాకు చెందిన ఓ గిరిజన బాలిక హత్యాచారం ఘటనతో అతను సాగిస్తున్న అనైతిక వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద బుధవారం విలేకరులకు తెలిపారు. నమ్మించి నయవంచన విజయనగరం జిల్లా శృంగవరపుకోటకు చెందిన కలవల వెంకటేశ్వరరావు (55) శ్రీకాకుళం పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా చదివాడు. గుత్తేదారుగా నిర్మాణ పనులు చేస్తుంటాడు. విశాఖ జిల్లా పెందుర్తి పరిధి సుజాతనగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతని వద్ద పని చేసే కూలీలు, వారి బంధువుల కుమార్తెలను చదివిస్తానని నమ్మించి విశాఖ నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించి ఆర్థిక అవసరాలు తీరుస్తూ వారిపై అత్యాచారానికి పాల్పడుతున్నాడు. 12 ఏళ్ల నుంచి ఈ తరహా అఘాయిత్యాలకు ఒడిగడుతున్నాడు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SETPRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP)
Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022